# 29న వాహనాల వేలం

డీటీసీ రాజరత్నం

గుంటూరు (నగరంపాలెం) : నిబంధనలు ఉల్లంఘించిన కారణంగా రవాణాశాఖ అధికారులు సీజ్ చేసి వివిధ పోలీస్ స్టేషన్‌లలో , బస్టాండ్‌లలో, డిపోలలో, రవాణాశాఖ కార్యాలయాల్లో రెండు నెలలకు పైగా ఉన్న వాహనాలను డిసెంబరు 29న వేలం వేయనున్నట్లు జిల్లా ఉపరవాణా కమిషనరు జీసీ రాజరత్నం ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో 253 ఆటో రిక్షాలు, 156 తేలిక రకం సరుకు రవాణా, గూడ్స్ ఆటోలు, 47 మాక్సిక్యాబ్‌లు, రెండు స్కూలు బస్‌లు, ప్రైవేటు సర్వీస్ వాహనం మొత్తం 459 వాహనాలు ఉన్నాయన్నారు. వాహనాలు విడుదల చేసుకోదలచిన వాహన యజమానులు ఫైనాన్సియర్స్ వాటికి సంబంధించి పత్రాలలో గుంటూరు రవాణా శాఖ కార్యాలయంలో డిసెంబరు 24వ తేదీ లోగా సంప్రదించి తగిన రుసుము చెల్లించి విడుదల చేసుకోవచ్చన్నారు. నిర్దేశించిన గడవుతేదీ లోగా వాహనాలు విడుదల చేసుకోని వారికి వాహనాల విడుదల కోసం ఆసక్తి లేదని భావించి డిసెంబరు 29వ తేదీన వాహనాలు వేలం వేస్తామన్నారు. వేలానికి సంబంధించిన దరఖాస్తులు డిసెంబరు 13వ తేదీ నుంచి ఆర్‌టిఏ కార్యాలయంలో పొందవచ్చన్నారు.